సిలికానాంధ్ర నిర్వహించిన జానపద గీత రచన పోటీలో ప్రోత్సాహక బహుమతి పొందిన పాట

# పడవ పాట

-డా.సురేంద్ర కె.దారా

ఏడకో ఈ పడవ పోయేది
ఏనాటికో మా బతుకు పండేది

పొద్దు పొడవక ముందే మా పాటు మొదలౌద్ది
పొద్దు కుంకేదాక ఈ యాత్ర సాగుద్ది
రాజులొస్తుంటారు పేదలొస్తుంటారు
ఎంతటోడైనాను పోయేది ఒకదారె
వాడుపోయేది మా దారే. . . ||యాడకో ||

ఉన్న వాడికి ఎంతున్నా లేనట్టే
లేనివాడికి కొంతున్నా ఉన్నట్టే
ఆదినుండీ కలిమిలేములు సవతులే
అయినా కానీ అవి కావడి కుండలె
అవి ఏనాటికీ జతలే. . . ||యాడకో ||

ఎండి ఏడ్పించినా పొంగి ముంచేసినా
తల్లిగోదారమ్మె మాకు దిక్కయ్యింది
గాలివాటే మాకు బతుకు బాటయ్యింది
కండల్ని కరిగిస్తే కూటిముద్దయ్యింది
అదె మాపొట్ట నింపేదీ. . . ||యాడకో ||

రాజులే పోయినా రాజ్యాలు మారినా
నీటితో పాటుగా మా బతుకు సాగుద్ది
ఈ చివర ఈ గట్టు ఆ చివర ఆ గట్టు
వీటి మధ్యనె మాకు జీవితం దడిగట్టు
ఈడె మా బతుకు కొడిగట్టూ. . . ||యాడకో ||

Dr.Surendra
8200 N Laurelglen Blvd,
Apt#2006
Bakersfield.CA 93311
U.S.A
suren_d@yahoo.com

